ఎక్కించాం. రెండు జీపులు కూడా
రెడీగా ఉంచాం. ఇక బయలుదేరడవే
దేవాలయంలో మరో మండప
గ్గీత ప్రవచనాలు కొనసాగుతున్నాయి
నాలుగు రోజులూ ఆగిపోయిన ప్ర
జునుండి పునఃప్రారంభించబడ్డాయి
గొంతు చాలా శ్రావ్యంగా వినవస్తోంది
''ఎండ తీక్షణం అవుతోంది.
ఆహారం దొరక్క ఆకలితో అల్లా
త్వరగా తెమలండిక'' కొందరు తొ
న్నారు.''ఇలా ఆలస్యం చేస్తే మ

రీతోపాటు
తరువాయి!
మీద భగవ
వర్షాల వలన
నాలు ఆరో
చెప్తున్నావిడ
క్కడ జనం
పోతున్నారు.
వర పెడుతు
ాళ్లు కొంత

మంది గీతాప్రవచనాలు వినడానికి జారుకునేటట్టున్నారు. చూస్కోండి మరి'' అని హెచ్చరిక చేస్తున్నారు కొందరు.

సెక్రటరీ కాలుగాలిన పిల్లిలా తిరుగుతూండడం చూసి ఇదివరకే అనుభవం ఉండడం వలన అతణ్ణి పక్కకి పిలిచి అడిగాను. ''ఎందుకు ఆలస్యం? పత్రికా విలేకర్ల కోసమా మన నిరీక్షణ?'' అని.

''అబ్బెబ్బే! వాళ్లకోసం కాదండీ. వాళ్లు ప్రభుత్వ వాహనాల్లో ఎప్పుడో వెళ్లిపోయారు. మా క్లబ్బు బేనర్లు రాయడానికిచ్చాం. అవింకా రాలేదు. లారీకి, జీపులకీ కట్టాలిగా. అవి రాగానే బయలుదేరిపోదాం...'' అంటున్న అతని మాటలకి మరోసారి విస్తుపోవడం నావంతయింది.

'అభిసంధాయ తు ఫలం- దంబార్థమపి చైవ యత్- ఇజ్యతే భరత శ్రేష్ఠ- తం యజ్ఞం విద్ధి రాజసం'

(అర్జునా! ఫలాన్ని ఆశిస్తూనో, దంబం కోసమో చేయబడేది రాజకీయ యజ్ఞమని తెలుసుకో)

- గీతాప్రవచనాలు శ్రావ్యంగా వినిపిస్తున్నాయ్.

**-యం.యస్.వి.గంగరాజు**
**(బరంపురం)**

# అయస్కాంతం

**"వస్తామండీ! థాంక్స్. ఒ ...బుని మా కాలేజీలో చేర్పిస్తారుగా" అ...టూ మళ్లీ మళ్లీ నమస్కారాలు చేస్తు... మారుతీ జెన్‌లో వెళ్లిపోయాడు బ్లో అ...ట్ రెసిడెన్షియల్ విద్యాసంస్థ అధినేత యాదగిరి.**

టీపాయ్ మీద వారు అందించి ... స్వీట్స్,
ఇంపోర్టెడ్ వాల్‌క్లాక్, ఇరవై వేల రూ ...యి
ఉన్న జీబ్యాగ్ వంకే విస్మ ...ంగా
చూస్తూండిపోయింది ఉమాదేవి. ... మన
అబ్బాయి వాళ్ల స్కూల్లో చదవలేద ...దా?
గవర్నమెంటు స్కూల్లోనా చది ...డు''
అడిగింది భర్తను.

''ఉమా! వాళ్లది రెసిడెన్షియల్ ...ద్యా
సంస్థ. ఇంటర్మీడియట్‌లో అడి ...న్‌కు
నలభై వేలు తీసుకుంటారు. అటు ...టిది
మన కిరణ్‌కు ఫ్రీ సీటు ఇస్తామన్నార ... మన
వాడి ఫోటో వాళ్ల ప్రచారానికి వాడు ...ంటా
మన్నారు. సరేనన్నాను. వీడు చది ... గవ
ర్నమెంట్ స్కూల్ వారు వీడి ...టో
పేపర్లో వేసి పబ్లిసిటీ ఇవ్వరు ...కదా
మనమే ఖర్చుపెట్టుకోవాలి. అబ్బా... కష్ట
పడ్డాడు. పదవ తరగతి పరీక్షల్లో ...ాల్గవ
ర్యాంకు సాధించాడు. అంతా భగ...తుడి
దయ. సరే! ఈ సరుకులన్నీ తీసి ...పెం
పెట్టు. ఎవరైనా చూస్తే అసూ ...పడ
తారు.''

మధ్యతరగతి కుటుంబానికి ...దిన ఉమా,
శంకరరావుల ఏకైక కుమారుడు కి...ణ్ పదవ తర
గతి పరీక్షల్లో ర్యాంకు సాధించడం ... వారి ఆనం
దానికి అవధులు లేవు.

★ ★ ★

పళ్ల మార్కెట్‌లో అరటిపం... కొనుక్కొని
వస్తున్న శంకరరావు, ఎదురుగా రి...ంచి కట్టలు
కట్టలుగా విసురుతున్న కరపత్రాలను ...చూసి ఆగిపో
యాడు. కిందపడిన ఒక కరపత్రం ...తిలోకి తీసు

కుని చూసి ఆనందించాడు. చిరునవ్వులు చిందిస్తున్న కిరణ్ ఫొటోతోపాటు మరికొందరి ఫొటోలు కూడా అందంగా ముద్రించి, వారు తమ సంస్థలోనే చదివి ర్యాంకులు సాధించారని, వారి హాల్ టికెట్ల నెంబర్లు కూడా వేశారు. శంకరరావు కొంతదూరం నడిచేసరికి రోడ్డుమీద చెల్లాచెదురుగా విసిరేసివున్న కరపత్రాలు, నాటిమీదనుండి నడిచి వెళ్ళిపోతున్న జనాన్ని చూసి హృదయం కల



చివేసింది. తన ఆశాజ్యోతి కిరణ్ ఫొటో మీద ఎవరో బురదతో వున్న చెప్పులతో నడిచిపోయారు. చాలా అందంగా కలర్‌లో ముద్రించిన ఆ పత్రాల మీద వారి పనుల హడావుడిలో నడిచి వెళ్ళిపోతున్నారు. శంకరరావు భారమైన హృదయంతో ఇంటికి చేరేసరికి ఉమాదేవి ఎదురై... ఏమిటి అలా వున్నారని అడిగింది.

ఏమీ లేదని చెప్పి అన్యమనస్కంగానే భోజనం చేసి బజారునుండి తెచ్చుకున్న మిఠాయి కిళ్ళీ పొట్లం విప్పాడు. కిళ్ళీ నోట్లో వుంచుకొని కాగితం అవతల పడెయ్యబోయి ఒకసారి పరికించి చూసి అవాక్కైపోయాడు. బ్లో అవుట్ విద్యాసంస్థ వారి కరపత్రం. కిరణ్ ఫొటోకి కిళ్ళీరంగు అంటుకొని అసహ్యంగా వుంది. మరోకసారి అతని హృదయం భారంగా మూలిగింది.

★ ★ ★

మర్నాడు ప్రొద్దునే హెయిర్ కటింగ్ సెలూన్‌కి వెళ్ళాడు శంకరరావు. వెంకట్రావు హెయిర్ కట్ చేసి, షేవింగ్‌కు శంకరరావు గడ్డానికి క్రీమ్ పట్టించి కబుర్లు చెబుతూ షేవ్ చేస్తున్నాడు. షేవ్ చేసిన క్రీమ్ నురగను చిన్న పేపర్‌పై రుద్ది తిరిగి షేవ్ చేయసాగేడు.

పేపర్ చూసిన శంకరరావు నిశ్చేష్టుడైపోయాడు. బ్లో అవుట్ విద్యాసంస్థవారు ప్రచురించిన కరపత్రాన్ని ముక్కలుగా చేసి ఒక దారానికి గుచ్చాడు వెంకట్రావు. కిరణ్ ఫొటో సగానికి చిరిగి వుంది. కింద అతని హాల్ టికెట్ నెంబరు వుంది. గబగబా షేవింగ్ ముగించుకుని ఇంటిముఖం పట్టాడు శంకరరావు. రేయింబవళ్ళు కష్టపడి, చదివి ర్యాంక్ సాధించిన తన కొడుకుని అంగడిలోని వస్తువుగా విక్రయించాడు. ఫలితం వాడి ఫొటోను కొందరు కాలితో తొక్కి వెళ్ళిపోతున్నారు. కిళ్ళీలకు కవర్ పేపర్‌గా, చివరకు సెలూన్లలో వేస్ట్ పేపర్ స్థాయికి దిగజారిపోయింది. వెంటనే ఒక నిర్ణయానికొచ్చాడు.

స్నానం ముగించి బట్టలు వేసుకుని బ్లో అవుట్ విద్యాసంస్థకు వెళ్ళాడు. యాదగిరి ఇచ్చిన గిఫ్ట్‌మనీ అతనికి తిరిగి ఇచ్చేసి కిరణ్ వాళ్ళ విద్యాసంస్థలో చేరడని, ఇకముందు తన కొడుకు ఫొటో కరపత్రంలో వేయొద్దని చెప్పి ఇంటిముఖం పట్టాడు. ఒక పెద్దపని దిగ్విజయంగా పూర్తిచేసిన ఆనందం, నెత్తిమీదున్న బరువును దించుకున్న ఫీలింగ్ అతనికి కలిగి తేలికపడిన హృదయంతో ఇంటిదారి పట్టాడు శంకరరావు.

**-ఎమ్.రాజారమ్య (పెనుగొండ)**